



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి బాలాజీ

ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లతో కౌంటింగ్

- పోలైన ఓట్లను బట్టి 15 నుంచి 22 రౌండ్లలో లెక్కింపు
- జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ

మచిలీపట్నం, మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు స్థానం ఎన్నికల కౌంటింగ్‌కు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో ఎంకే మీనా గురువారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి నియోజకవర్గానికీ 14 టేబుళ్ల ద్వారా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు బాలాజీ తెలిపారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలైన ఓట్లను బట్టి 15 నుంచి 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపును పూర్తి చేసేందుకు ప్రణాళికను రూపొందించామని తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు వేర్వేరు కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో టేబుల్‌కు కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు సహాయకులు, ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించనున్నట్టు తెలిపారు. వీరికి విధులు కేటాయించేందుకు ఈనెల 26న, జూన్ 3వ తేదీన ర్యాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం పార్లమెంట్ నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేసి నాలుగు రౌండ్లలో పూర్తిచేస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ల సంఖ్యను బట్టి టేబుళ్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కౌంటింగ్‌లో పాల్గొనే సిబ్బందికి ఈనెల 28వ తేదీన, జూన్ 3వ తేదీన రెండు పర్యాయాలుగా శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు.

కౌంటింగ్‌పై పూర్తిస్థాయి అవగాహన ఉండాలి

సాధారణ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బాలాజీ తెలిపారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపుహాలులో ఓట్లలెక్కింపు ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్లకు గురువారం శిక్షణా కార్యకమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తూచా తప్పకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అందుకు అనుగుణంగా మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరౌండ్ ఫలితాలను కచ్చితంగా లెక్కించి డిస్‌ప్లే చేయాలన్నారు. ఓట్ల లెక్కింపులో పాటించాల్సిన నియమాలను ప్రతి టేబుల్ వద్ద అంటించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, బందరు ఆర్డీవో ఎం.వాణి, నోడల్ అధికారి మురళీకిషోర్, మ్యాన్‌పవర్ నోడల్ అధికారి ఆనందకుమార్ పాల్గొన్నారు.


యంత్ర పూజ్యం

సబ్సిడీ వ్యవసాయ యంత్రాల పంపిణీ శూన్యం

- వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇచ్చింది ఒక్కసారే
- 2021-22, 23లలో 364 గ్రూపుల దరఖాస్తులు
- పరికరాలు ఇచ్చింది కేవలం 224 గ్రూపులకే
- గతేడాది దరఖాస్తులు స్వీకరించని అధికారులు
- కొర్రీలతో నిలిపివేసిన ప్రభుత్వం

వ్యవసాయాన్ని దండగకాదు పండగ చేస్తామని వైసీపీ పాలకులు చెబుతూ వచ్చారు. వ్యవసాయంలో కీలకమైన యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించకుండా ఈ ఐదేళ్లపాటు రైతుల సహనానికి పరీక్ష పెట్టారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రపరికరాలు ఒకే ఒక్కసారి ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. రైతులు యంత్ర పరికరాల కోసం డీడీలు చెల్లిస్తామని మండల వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం తమ వద్ద వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించిన దరఖాస్తులు ఏవీ పెడింగ్‌లో లేవని, సబ్సిడీ సొమ్ము కూడా ఏమీ లేదని వ్యవసాయశాఖ అధికారులు తేల్చి చెప్పడం విడ్డూరంగా ఉంది.





ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : టీడీపీ హయాంలో ఏటా వ్యవసాయ యంత్ర పరికరాలను కనీసంగా రూ.25 కోట్ల సబ్సిడీపై అందిచేవారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లతోపాటు పవర్‌స్ప్రేయర్లు, ఇతరత్రా పరికరాలను రైతులకు వ్యక్తిగతంగా సబ్సిడీపై ఇచ్చేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక డాక్టర్ వైఎస్సార్ యంత్రసేవా కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రపరికరాలు ఇస్తామని ప్రకటించారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసిన కస్టమ్‌హైరింగ్ సెంటర్ (సీహెచ్‌సీ)లలో ఐదు లేదా ఆరుగురు సభ్యులు గ్రూపుగా ఏర్పడితేనే సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇస్తామని నిబంధన పెట్టారు. వ్యవసాయంలో ఉపయోగించే పవర్‌వీడర్లు, ప్యాడీరేపర్లు, కల్టివేటర్లు, చిన్న ట్రాక్టర్లు, రోటోవేటర్లు, నూర్పిడి యంత్రాలు, పవర్‌స్ప్రేయర్లు, బ్రష్‌కట్టర్లు, చాప్‌కట్టర్లు, కేజ్‌వీల్స్ రాయితీపై రైతులకు అందిస్తామని చెప్పారు. ఆయా యంత్రాల ఖరీదును బట్టి 50 శాతం బ్యాంకులోను, 40 శాతం మేర సబ్సిడీ, 10 శాతం రైతుల వాటాగా చెల్లించాల్సి ఉంది. జిల్లాలో 364 గ్రూపులుగా రైతులు ఏర్పడి, యంత్ర పరికరాల కోసం రైతుల వాటాగా నగదును డీడీలు తీసి ఆయా మండల వ్యవసాయశాఖ కార్యాలయాల్లో అందజేశారు. 2021-22, 2022-23 సంవత్సరాలకు కలిపి 364 గ్రూపులకు 224 ట్రాక్టర్లు, 45 హార్వెస్టర్లు, ఇతర పరికరాలను అందజేసినట్టుగా చూపారు. రూ.14 కోట్లను సబ్సిడీగా అందజేసినట్టుగా చూపి చేతులు దులుపుకున్నారు. 2023-24లో యంత్ర పరికరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులూ ఇవ్వలేదు. 2024-25లో ఎంతమేర పరికరాలు ఇస్తారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఆరు నుంచి ఎనిమిది వేల రూపాయల ధర పలికే పవర్ స్ప్రేయర్లను కూడా వైసీపీ ప్రభుత్వంలో ఇవ్వకపోవడం గమనించదగ్గ అంశం.

గతంలో అధికార పార్టీ నాయకులు సిఫార్సు చేస్తేనే...

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏడాదికి కనీసంగా రూ.25 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను రైతుల గ్రూపులకు, వ్యక్తిగతంగాను ఇచ్చేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్కో రైతుకు వ్యవసాయ యంత్రపరికరాలను ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన యంత్ర పరికరాలు కూడా వైసీపీ నాయకులు సిఫార్సు చేసిన వారికే ఇచ్చారనే ఆరోపణలున్నాయి. యంత్రపరికరాలు తీసుకున్న రైతులు వారి గ్రామంలో వ్యవసాయ పనులు పూర్తయిన తరువాత ఆర్‌బీకేలో నిర్ణయించిన ధరల ప్రకారం ఇతర గ్రామాల్లోని రైతులకు ఈ పరికరాలను అద్దె ప్రాతిపదికన ఇవ్వాలని నిర్ణయించారు. హార్వెస్టర్లు, ట్రాక్టర్లు తీసుకున్న అధికారపార్టీ నాయకులు వాటిని విక్రయించేశారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో కాకుండా నవంబరు, డిసెంబరు నెలల్లో పరికరాలు ఇచ్చినా అంతగా ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే యంత్రపరికరాలను ఇస్తామని, ప్రస్తుతం వరి విత్తనాల అందజేత, ఎరువుల స్టాకును రైతులకు అందుబాటులో ఉంచే ప్రయత్నంలో ఉన్నామని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

లోటస్ లోపల..!

- బెట్టింగ్‌లకు అడ్డాగా లోటస్ ల్యాండ్‌మార్క్
- మాజీమంత్రి అనుచరుడి కనుసన్నల్లో బుకీలు
- వాసుతో పాటు పూర్ణ వంటి బడా బుకీలకు బాస్
- సీజన్‌లో రూ.వందల కోట్లలో నడుస్తున్న బెట్టింగ్
- ఒకప్పుడు చోటా రౌడీలు.. నేడు బడా బుకీలు
- అతితక్కువ కాలంలోనే రూ.కోట్ల సంపాదన
- మాజీమంత్రి, తూర్పుగోదావరి జిల్లా వైసీపీ ఎమ్మెల్యేతో సత్సంబంధాలు

బెంగళూరు రేవ్ పార్టీ మూలాలు బెజవాడను కుదిపేస్తున్నాయి. ఒకప్పుడు చోటామోటా రౌడీలుగా ఉన్నవారు వైసీపీ నాయకుల అండతో దేశాన్ని దడపుట్టించే బుకీల అవతారమెత్తుతున్నారు. బెంగళూరు రేవ్ పార్టీ సూత్రధారి లంకపల్లి వాసు ఉదంతం బుధవారమే బయటపడగా, అతని గాడ్‌ఫాదర్ పూర్ణ, వీరిద్దరికీ సాయపడుతున్న ఓ మాజీమంత్రి అనుచరుడి బాగోతాలు గురువారం వెలుగులోకి వచ్చాయి. అయోధ్యనగర్‌లోని లోటస్ ల్యాండ్‌మార్క్‌లో ఉంటున్న మాజీమంత్రి అనుచరుడికి వాసు, పూర్ణ సన్నిహితులని, ఇక్కడే భారీస్థాయిలో బెట్టింగ్‌లు జరుగుతున్నాయని ఆ పార్టీవారే చెబుతున్నారు.



(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : అయోధ్యనగర్‌లోని లోటస్ ల్యాండ్‌మార్క్‌లో నివాసం ఉంటున్న మాజీమంత్రి అనుచరుడు బెట్టింగ్ బుకీలకు అండదండలు అందిస్తున్నాడని సమాచారం. రాజకీయ నాయకులు, ఇటు పోలీసు అధికారులతో మాట్లాడి వారి బెట్టింగ్ వ్యాపారం నిర్విఘ్నంగా సాగేలా చూస్తున్నాడని తెలుస్తోంది. బెంగళూరు రేవ్ పార్టీలో పట్టుబడిన వాసుకు తెరవెనుక అండదండలు అందించిన వ్యక్తి ఈయనే అని సమాచారం. వాసును మించిన మరో వ్యక్తి కూడా ఈ మాజీమంత్రి అనుచరుడి కనుసన్నల్లో లోటస్‌లో రూ.కోట్లలో బెట్టింగ్ వ్యాపారం చేస్తుంటాడు.

పూర్ణ ఎవరు..?

పూర్ణ అన్న అని అందరూ ముద్దుగా పిలుచుకునే ఇతనే వాసుకి గాడ్‌ఫాదర్. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న బుకీల్లో ఇతను ప్రముఖుడు. పూర్ణ, వాసు కనుసన్నల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 300 మంది బుకీలు ఉన్నారని సమాచారం. ఐపీఎల్, వరల్డ్‌కప్, పాకిస్తాన్-ఇండియా మ్యాచ్‌లు వచ్చినప్పుడు ఈ బుకీలు.. క్రికెట్ పిచ్చోళ్ల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొట్టేస్తుంటారు. క్రికెట్ సీజన్ లేనప్పుడు పేకాట, సింగిల్ నెంబర్లు వంటి బెట్టింగులు నడిపిస్తుంటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నడిచే ఈ బెట్టింగ్ వ్యాపారాలకు లోటస్ కేంద్రమని సమాచారం. నిత్యం రద్దీగా ఉండే అయోధ్యనగర్ లోటస్‌లో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల నుంచి వివిధ శాఖల అధికారులు, బడా వ్యాపారులు, ఉద్యోగులు నివాసం ఉంటున్నారు. ఇంతటి కీలకమైన ప్రదేశంలో బుకీల కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీసుల నుంచి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసే బాధ్యత మాజీమంత్రి అనుచరుడు తీసుకున్నారు. పోలీసులకు పెద్ద ఎత్తున నెలవారీ మామూళ్లు పంపడం, వారి ఇళ్లలో జరిగే కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ధనసాయం అందించడం వంటివన్నీ మాజీమంత్రి అనుచరుడే చూసుకుంటాడు.

ఎందరో ఆత్మహత్యలకు కారకులు

కొద్దిరోజుల క్రితం గాంధీనగర్‌కు చెందిన ఓ యువకుడు క్రికెట్ బెట్టింగ్‌లో ఓడిపోయి డబ్బు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడు. (మిగతా 6లో)

వీసా.. అందని భరోసా..

విద్యార్థులకు అందని ద్రాక్షగా వీసా

- ఉన్నత విద్య కోసం రెండు జిల్లాల్లో భారీగా దరఖాస్తులు
- ఓపెన్ అయిన ఐదు నిమిషాల్లోనే బుక్కైపోతున్న స్లాట్స్
- కన్సల్టెన్సీల కనుసన్నల్లో తెరవెనుక వ్యాపారం
- బయోమెట్రిక్, ఇంటర్వ్యూల కోసం ఇతర రాష్ట్రాలకు..
- బెజవాడలో ఎంబసీ ఏర్పాటు చేయాలనే డిమాండ్

విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొందాలనేది చాలామంది విద్యార్థుల కల. కానీ, అది సాకారం చేసుకోవడం మాత్రం కష్టతరంగా మారింది. ఇందుకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన విద్యార్థులే నిదర్శనం. దేశ విదేశాల్లో చదువుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండు జిల్లాల విద్యార్థులు అధికంగా వీసా కోసం దరఖాస్తు చేసుకుంటుండగా, స్లాట్స్ మాత్రం దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. ఓపెన్ అయిన ఐదు నిమిషాల్లోనే ఎఫ్1 వీసాలకు స్లాట్స్ అయిపోతుండటంతో విద్యార్థులకు విదేశీ విద్య అందని ద్రాక్షగా మారుతోంది. కన్సల్టెన్స్ సంస్థల కనుసన్నల్లో ఈ స్లాట్స్ వ్యాపారం గుట్టుగా సాగుతోంది.



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : జూన్, జూలై, ఆగస్టు నెలల్లో ప్రారంభమయ్యే ఎడ్యుకేషన్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి విదేశాల్లో విద్యనభ్యసించేందుకు విద్యార్థులు సమాయత్తమవుతుంటారు. ఇలాంటి వారంతా గత నాలుగైదు నెలలుగా 7 వేలకు పైగా పాస్‌పోర్టులు తీసుకున్నట్టు సమాచారం. అమెరికా, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, ఇంగ్లండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియాతో పాటు యూరప్, చైనా, మలేషియాలో చదువుకునేందుకు ఆయా యూనివర్సిటీల అనుమతి లేఖలు పొందుతున్నారు. వీరందరి కళ్లూ వీసాలపైనే ఉంది. ఎంబసీ ఎప్పుడు స్లాట్స్ కోసం ఆన్‌లైన్ ఓపెన్ చేస్తుందోనని నెల రోజులుగా ఎదురుచూస్తున్నారు. తీరా.. ఓపెన్ చేసిన ఐదు, పది నిమిషాల్లోనే స్లాట్స్ బుక్ అయిపోవటంతో వందలాది మంది ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వర్సిటీల్లో అడ్మిషన్ ఫీజులు చెల్లించి, బ్యాంకు రుణాలు తీసుకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. కన్సల్టెన్సీ సంస్థల ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికే తప్ప.. వ్యక్తిగతంగా దరఖాస్తులు చేసుకున్నవారికి మాత్రం పెద్దగా స్లాట్స్ బుక్ కావట్లేదు.

దూరాభారమే..

కన్సల్టెన్సీల ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారిలో చాలామందికి హైదరాబాద్ ఎంబసీ పరిధిలో బయోమెట్రిక్, ఇంటర్వ్యూలకు హాజరు కావటానికి అవకాశం వస్తోంది. మిగిలిన వారందరికీ చెన్నై, ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా ఎంబసీలకు పిలుస్తున్నారు. ఇది ఇబ్బందికరమైన అంశం. బయోమెట్రిక్ తీసుకోవటానికి ఒకరోజు, నాలుగైదు రోజుల తర్వాత ఇంటర్వ్యూకు హాజరు కావడమనేది పెద్ద సమస్యగా మారింది. నాలుగైదు రోజుల తేడాలో అంత దూరం వెళ్లి రావడం కష్టమవుతోంది.

కన్సల్టెన్సీ సంస్థల కనుసన్నల్లో..

విజయవాడ కేంద్రంగా అనేక కన్సల్టెన్సీలు నడుస్తున్నాయి. కొన్ని సంస్థలు మాత్రం దీనిని వ్యాపార దృక్పథంతో చూస్తున్నాయి. ముందస్తుగా స్లాట్స్ హోల్డ్‌లో పెడుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. ఆ తర్వాత స్లాట్స్ దొరకని వారికి వీటిని అమ్ముకుంటున్నారు. చాలా కన్సల్టెన్సీలు తమ కాంటాక్ట్ వాట్సాప్ డీపీల్లో తమ దగ్గర స్లాట్స్ ఉన్నాయన్న సందేశాలను పెడుతుండటం గమనార్హం. ఇలా వాట్సాప్ డీపీలు పెట్టిన వారికి ఫోన్ చేస్తే.. ఎఫ్1 వీసా స్లాట్స్ కోసం రూ.15 వేలు అడుగుతున్నారు. కన్సల్టెన్సీల ద్వారా వెళ్లేవారికి ఎఫ్1 వీసాల కోసం 300 డాలర్లు కట్టించుకుంటున్నారు. జీఎస్టీ అన్నీ కలుపుకొంటే రూ.30 వేలు అవుతోంది. స్లాట్ దొరకని వారికి మాత్రం ఇదే కన్సల్టెంట్స్ ద్వారా ప్రయత్నిస్తే రూ.45 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతోంది.

బెజవాడకు ఎంబసీ రావాలి..

విద్యాహబ్‌గా ఉన్న బెజవాడకు ఎంబసీ రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాంతం నుంచే అధిక సంఖ్యలో వీసాల కోసం దరఖాస్తులు చేసుకునేవారున్నారు. దీంతో పాటు నవ్యాంధ్రప్రదేశ్ నడిబొడ్డున ఈ ప్రాంతం ఉంది. ఇప్పటి వరకు ఏపీకి ఎంబసీ సాకారం కాలేదు. ఈ ఎంబసీని విజయవాడలో ఏర్పాటు చేయటం ద్వారా విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. వీసా స్లాట్ బుకింగ్ బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించే వీలుంటుంది. అలాగే, కన్సెల్టెన్సీ సంస్థలు చాలావరకు విజయవాడలోనే ఉన్నాయి. కాబట్టి ఈ ప్రాంతానికి చెందినవారు ఎన్ని ముందస్తుగా బ్లాక్ చేశారో సమాచారం తెలుసుకునే వీలుంటుంది. ఎంబసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశాలూ ఉన్నాయి. హైదరాబాద్, ఇతర పొరుగు రాష్ట్రాల్లో ఎంబసీలకు వెళ్లి విచారణ చేసి, ఫిర్యాదు చేసే పరిస్థితులు ఉండవు.

రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ..

ఐఎఫ్ఎస్ ర్యాంకు కొట్టేశాడు

» తుమ్మల కృష్ణచైతన్య ఘనత



- 6లో..

అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

» ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

- 6లో..

నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

తుక్కు తుక్కు...

- ఆర్టీసీ బస్సుల్లో డేంజర్ బెల్స్
- గేర్ బాక్స్ స్లిప్, స్టీరింగ్ స్టక్ సమస్యలతో అవస్థలు
- గ్యారేజీల్లో ఫిర్యాదు చేస్తున్న డ్రైవర్లు
- ఫిర్యాదులను ఖాతరు చేయని అధికారులు

ఆర్టీసీ బస్సుల్లో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. బస్సుల్లో తరచూ సమస్యలు ఏర్పడుతుండటంతో డ్రైవర్లు గ్యారేజీల్లో ఫిర్యాదులు చేస్తున్నారు. అయినా ఆర్టీసీ ఉన్నతాధికారుల్లో చలనం లేకపోవడం, మరమ్మతులు కూడా అరకొరగా జరగడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఆర్టీసీ బస్సులకు పదేపదే సమస్యలొస్తున్నాయని రెండు జిల్లాల్లోని డ్రైవర్లు.. డిపో గ్యారేజీల్లో పెద్ద ఎత్తున ఫిర్యాదు చేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ప్రాణనష్టంతో పాటు తమ ఉద్యోగాలూ పోతాయని డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో ప్లాట్‌ఫాంపైకి బస్సు దూసుకొచ్చిన ఘటనలో బాధ్యులైన అధికారులను వదిలేశారు. ఆర్టీసీ సిబ్బందినే బలి పశువులు చేశారు. ఈ నేపథ్యంలో బస్సుల కండీషన్‌పై ఉన్నతాధికారులతో చర్చించాలని గుర్తింపు సంఘాలైన ఈయూ, ఎన్ఎంయూఏకు డ్రైవర్లు ఫిర్యాదు చేస్తున్నారు.

గేర్ బాక్స్ స్లిప్, స్టీరింగ్ స్టక్‌తో ప్రధాన సమస్య

ఇటీవల కాలంలో డ్రైవర్లను రెండు ప్రధాన సమస్యలు భయపెడుతున్నాయి. వాటిలో ఒకటి గేర్ బాక్స్ స్లిప్ కావటం, రెండోది స్టీరింగ్ స్ట్రక్ కావటం.



గేర్ బాక్స్ స్లిప్ కావడమనేది తరచూ జరుగుతోంది. గేర్ బాక్స్‌లో వీల్స్ అరిగిపోవటం వల్ల ఇలా జరుగుతోంది. ఈ గేర్ బాక్స్‌లను కంప్లీట్ ఓవర్ హాలింగ్ (సీవో) చేయించాల్సి ఉండగా, అలా చేయట్లేదు. గేర్ బాక్స్‌లో స్పేర్స్ ఖర్చుతో కూడుకున్నవి కావడం వల్లే ఈ పనులు చేయట్లేదు. ఫలితంగా గేర్ బాక్స్‌లు సరిగ్గా పనిచేయక గేర్లు స్లిప్ అవుతున్నాయి. ఈ సమస్య వల్లే పీఎన్‌బీఎస్‌లో ప్రమాదం జరిగింది. ఇక స్టీరింగ్ స్ట్రక్ సమస్య వల్ల బస్సు అప్పటికప్పుడు ప్రమాదానికి గురవుతుంది. హై ఎండ్ బస్సులు తప్ప మిగిలిన వాటికి పవర్ స్టీరింగ్స్ ఉండవు. హైడ్రాలిక్ స్టీరింగ్స్ ఉంటాయి. వీటికి వేన్ పంపు అనుసంధానమై ఉంటుంది. ఈ పంపు.. స్టీరింగ్‌కు ప్రెజర్‌ను ఇస్తుంది. ఈ వేన్ పంపులే ఇప్పుడు సమస్యగా మారాయి. స్టీరింగ్ చక్కగా తిరిగేలా ఇవి ఆయిల్‌ను పంపు చేస్తుంటాయి. ఇవి తరచూ ఫెయిల్ అవటం వల్ల స్టీరింగ్‌పై కంట్రోల్ ఉండదు. స్టీరింగ్ స్ట్రక్ కావటానికి రబ్బర్ బుష్‌లు లేకపోవటం కూడా ఓ కారణమే. ఏలూరులో బస్సు ప్రమాదానికి కారణమిదే.

బెస్ట్ క్వాలిటీ నినాదంతోనే తంటా

ఆర్టీసీ అధికారులు ఇటీవల 'లీస్ట్ ప్రైసెస్-బెస్ట్ క్వాలిటీ' నినాదాన్ని తీసుకొచ్చారు. (మిగతా 6లో)

ప్రకటన

సదరు నా క్లయింట్లు మేకా వెంకట రామ్‌కుమార్ గారి భార్య శ్రీమతి కొండవేటి శారద రాజ్యలక్ష్మి మరియు పంచకర్ల (లేటు) నాగేశ్వరరావు గారి భార్య శ్రీమతి పంచకర్ల రత్నకుమారి గారలు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కోగంటి కోటయ్య గారి కుమారుడు కోగంటి రామమోహనరావు గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిశ్చయించుకున్నారు. సదరు కోగంటి రామమోహనరావు గారు సదరాస్తిని కిలారి రామమోహనరావు గారి వద్ద నుండి ద.నెం.879/2002రుగా క్రయం పొందియున్నారు. సదరాస్తిని కిలారి రామమోహనరావు గారి తల్లిగారైన వెంకట సుబ్బమ్మ గారి పేర ఆమె తండ్రి గారైన తోటకూర గురవయ్య గారు ది.24-04-1955వ తేదీన ద.నెం. 442/1955రుగా (రు.2-34లు) దఖలు పరిచినారు. సదరు వెంకట సుబ్బమ్మ గారు ది.22-07-2001వ తేదీన పరమపదించారు. కిలారి వెంకట సుబ్బమ్మ గారి మరణానంతరం కిలారి రామమోహనరావు గారికి సంక్రమించి వారు సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కుభుక్తములలో అనుభవించుచూ ఉన్న ఆస్తిలో విజయవాడ అర్బన్ అగ్లామరేషన్ లోని పెరిఫెరల్ ఏరియాలో మొత్తం చ.గ.11325.6లు భూమి వుండి వుండెననియూ జీ.ఓ. ఎం.ఎస్. నెం. 733/88 రు రెవిన్యూ యుసి-1 శాఖ ది.31-10-1988వ తేదీన జారీ చేసిన జీ.ఓ. ద్వారా సదరు మినహాయింపును ఉపయోగించుచూ ద.నెం.879/2002 రు ద్వారా కోగంటి రామమోహనరావు గారికి పోరంకి గ్రామ రీ.సర్వే.నెం.337-4, 338-3 ల్లలో ప్లాటు నెం. 12, 13 ల్ల దాఖలా చ.గ.588.8లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును విక్రయించియున్నారు. తదుపరి సదరాస్తికి కోగంటి రామమోహనరావు గారు పెనమలూరు మండల తహశీల్దారు గారిచే ది.01-05-2024వ తేదీన మంజూరు చేయబడిన ఎండార్స్‌మెంటు రీత్యా సబ్ డివిజన్ కాబడిన పోరంకి గ్రామ రీ.సర్వే.నెం.337-1రులో యు.1-12లల్లో చ.గ.588.8లు స్థిరాస్తి నివేశన స్థలము సదరు కిలారి రామమోహనరావు గారి స్వాధీనములో వుండియున్నది. సదరాస్తికి కోగంటి రామమోహనరావు గారు ది. 23-02-2010వ తేదీన వి జి టి యం ఉడా, విజయవాడ వారిచే నెం.ఆర్.సి.సి8 / 10534 / 2008రుగా లే-అవుట్ నిమిత్తం ఉత్తర్వులు పొందియున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు ఆస్తికి ఇంకెవరైనా హక్కుదారులు, వారసులు, మరియు ఎవరికైనా హక్కులు, అభ్యంతరములు వున్న యెడల యీ ప్రకటన జారీ చేసిన 7 రోజులలోపు అభ్యంతరములు తెలుపవలెను. లేనియెడల సదరు దిగువ షెడ్యూలు ఆస్తి నిర్వివాదమైన ఆస్తి అని గుర్తించబడును.

షెడ్యూలు ఆస్తి: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పోరంకి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన పోరంకి గ్రామం తాలూకు గుడూరు గ్రామ రీ.సర్వే.నెం.337-4 రు, రీ.సర్వే.నెం. 338-3రు సబ్ డివిజన్ దాఖలా రీ.సర్వే.నెం. 337-1రులో ప్లాట్ నెం.12, 13 ల్ల దాఖలా డోరు నెం.7-195 రుకు సమీపమున గల చ.గ.588.8లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు :** కిలారి రామమోహనరావు గారిచే ఏర్పాటు చేయబడిన రోడ్డు అ.106-0లు, **దక్షిణం :** ప్లాట్ నెం.11 రు దాఖలా బి. హరనాథ్‌బాబు గారి స్థలం అ. 50-0లు, **పడమర:** తాతినేని రమలమ్మ గారి ఆస్తి అ.106-0లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.420 రు దాఖలా గోనెల శకుంతల గారి ఆస్తి అ.50-0లు.

తాతా రవి, న్యాయవాది
డోరు నెం.18/157, సుకర్లాబాద, మచిలీపట్నం, సెల్ నెం. 9440014666

అరాచక శక్తులపై ఉక్కుపాదం..



కోనేరుసెంటర్‌లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది



» కోనేరుసెంటర్‌లో మాక్‌డ్రిల్

అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

» కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

మచిలీపట్నం టౌన్, మే 23 : కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి హెచ్చరించారు. ఈ సందర్భంగా కోనేరు సెంటర్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ర్యాలీ చేస్తూ శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా ఆకతాయిలు ర్యాలీ చేస్తున్నట్టు.. వారిపై లాఠీ చార్జి చేస్తున్నట్టు, నీటితో అల్లరి మూకలను కట్టడి చేసే విధంగా ప్రదర్శన నిర్వహించారు. భాష్పవాయు ప్రయోగంతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతో కృష్ణాజిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించామని, అదే విధంగా కౌంటింగ్ ప్రక్రియ కూడా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో బందరు డీఎస్పీ అబ్దుల్ సుభాన్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



ఐఎఫ్ఎస్ ర్యాంకు కొట్టేశాడు

» తుమ్మల కృష్ణచైతన్య ఘనత



హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 23 : రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ సివిల్స్‌లో ఆల్ ఇండియాస్థాయిలో తుమ్మల కృష్ణచైతన్య 74వ ర్యాంకు సాధించి తన కలను సాకారం చేసుకున్నాడు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి చెందిన తుమ్మల కృష్ణచైతన్య యూపీపీఎస్సీ-2023 సివిల్ పరీక్షల్లో ఐఎఫ్ఎస్(ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) 74వ ర్యాంకు సాధించారు. ప్రాథమిక విద్య నుంచే చదువులో ప్రతిభ కనబరచిన కృష్ణచైతన్య ఎంసెట్‌లో ర్యాంకు సాధించి జేఎన్టీయూలో కెమికల్ ఇంజనీరింగ్ చేశారు. ఐఏఎస్ కావలనే బలమైన కోరికతో 2014లో ఢిల్లీలో శిక్షణ తీసుకుని 4వ ప్రయత్నంలో ఐఎఫ్ఎస్ క్యాటగిరీలో 74వ ర్యాంకు సాధించారు. రాష్ట్ర సచివాలయంలో విధులు నిర్వహిస్తూనే ఐఎఫ్ఎస్ సాధించడం పట్టుదలకు నిదర్శనమని ఆళ్ల గోపాల కృష్ణ, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. కృష్ణ చైతన్యను తాత, అమ్మమ్మ ఇతర కుటుంబసభ్యులు, సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ వునులూరి లక్ష్మీనారాయణ, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు తుమ్మల దశరధరామయ్య, పాల సొసైటీ అధ్యక్షుడు మొవ్వా శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

కుటుంబసభ్యులు, గ్రామస్థుల ప్రోత్సాహంతోనే ఐఎఫ్ఎస్‌కు ఎంపికయ్యానని కృష్ణచైతన్య ఫోన్‌లో తెలిపారు. తండ్రి తుమ్మల రాజారావు నవతలో ఉద్యోగం చేస్తుండగా, తల్లి సుజాత అండగా నిలబడ్డారన్నారు. సోదరి రోజా ప్రియాంక విజయవాడ జలవనరుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

» 24 పరీక్షా కేంద్రాలు, 6046 మంది విద్యార్థులు

మచిలీపట్నం టౌన్, మే 23 : కృష్ణాజిల్లాలో శుక్రవారం నుంచి టెన్త్ క్లాస్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు డీఈవో తాహెరా సుల్తానా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 24 పరీక్షా కేంద్రాల్లో 6046 మంది పరీక్షలకు హాజరుకానున్నారని, 24 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 24 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 302 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్టు చెప్పారు. 11 స్టోరేజ్ పాయింట్ల ద్వారా ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని, 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని డీఈవో తెలిపారు. 395 పాఠశాలలకు చెందిన 6046 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ ఉంటుందన్నారు. జూన్ 1 నుంచి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు డీఈవో తెలిపారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

పాఠశాలల్లో కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయండి

» కృష్ణా కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు చిన్ననాటి నుంచే పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాశాఖ, వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతివ్యవసాయ విభాగాల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబరులో ఆయాశాఖల అధికారులతో గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, సేంద్రీయ వ్యవసాయపద్ధతులను విద్యార్థులకు తెలియజేసేందుకు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని 119 ఆర్బీకేల పరిధిలోని పాఠశాలల్లో న్యూట్రీగార్డెన్‌పై తగిన విధంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు.కూరగాయల మొక్కల పెంపకానికి అనువుగా ప్రహరీలున్న పాఠశాలలను గుర్తించి ఈనెల 12వతేదీలోగా కార్యక్రమానికి రూపకల్పన చేయాలన్నారు. జేసీ గీతాంజలి శర్మ, డీఈవో తాహెరాసుల్తానా, ఉద్యానశాఖ జేడీ జ్యోతి, ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారి పార్థసారధి, డ్రిప్ ఇరిగేషన్ విభాగం అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి సహకార సంఘాల కంప్యూటరీకరణ

» జిల్లా సహకార శాఖాధికారి ఫణి

మచిలీపట్నం టౌన్ : రైతుల ఆర్థిక లావాదేవీల్లో ఏవిధమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జిల్లాలోని 213 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను ఆరు నెలల్లో కంప్యూటరీకరణ పూర్తి చేస్తామని జిల్లా సహకార శాఖాధికారి ఫణి అన్నారు. మచిలీపట్నం చిలకలపూడిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అందజేసిన సాఫ్ట్‌వేర్‌ను అన్ని సహకార సంఘాల్లో అమలు చేస్తున్నామన్నారు. రైతుల పాస్‌పుస్తకాలు, ఆధార్ నెంబర్లు, భూమి వివరాలు, ఫోన్ నెంబర్లు ఈ-కేవైసీ ద్వారా అప్‌డేట్ చేసిన వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఇందుకు రైతులు సహకరించాలన్నారు. దీనివల్ల ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీ పథకాలు తక్షణం అమలు జరుగుతాయన్నారు. ఎరువులు, విత్తనాల పంపిణీ, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతులకు ఇచ్చే రాయితీలన్నీ అందేందుకు కంప్యూటరీకరణ తక్షణ అవసరమన్నారు. ఇందుకుగాను ప్రతి సహకార సంఘానికి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ప్రతినెలా కంప్యూటరీకరణ ఎంతవరకు వచ్చింది తనిఖీ చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫార్మాట్ ప్రకారం రైతులు తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

'సంపద' కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

చల్లపల్లి, మే 23 : చల్లపల్లి గ్రామ పంచాయతీ నిర్వహణలోని సంపద తయారీ కేంద్రాన్ని గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌లోని ఐదుగురు అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో కూడిన బృందం పర్యటనలో పాల్గొంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ పరిపాలన, విధులు, పారిశుధ్య నిర్వహణ, చెత్తసేకరణ, సంపద తయారీ తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించే క్రమంలో నిర్దేశిత బృంద సభ్యులు చల్లపల్లిలో పర్యటించారు. స్వచ్ఛ చల్లపల్లి సహకారంతో నిర్మించిన సంపద తయారీ కేంద్రాన్ని, సంపద తయారీ విధానాలను పరిశీలించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పీవీ మాధవేంద్రరావులు బృందసభ్యులకు గ్రామంలో చెత్తసేకరణ విధానం, విభజన, నాడెపు పిట్ల నిర్వహణ, వర్మి తయారీ విధానాలను తెలియచేశారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు విపుల్ పన్వార్, శశికాంత్ శర్మ, మయాంక్ కుమార్ సింగ్, పవన్ కుమార్ శర్మ, సుధాన్షు ఆనంద్, నోడల్ ఆఫీసర్ అమీర్‌భాషా, డీపీఆర్సీ కన్సల్టెంట్ బి.చిన్నారావు, చల్లపల్లి ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ కె.సుధాకర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అలీనఖీ పాలెంలో కార్డన్ సెర్చ్

» 31 ద్విచక్రవాహనాలు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

అలీనఖీపాలెం(పమిడిముక్కల), మే 23 : పోలింగ్ అనంతరం గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు, హింసాత్మక ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రతిపౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్‌బాబు సూచించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలు, అనుమానాస్పద ప్రదేశాల్లో కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల, తోట్లవల్లూరు, కూచిపూడి ఎస్సైలు, ఏఆర్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి గురువారం అలీనఖీపాలెంలో పర్యటించి సోదాలు చేశారు. ఈ సందర్భంగా అనుమానిత ప్రదేశాలలో ముమ్మర తనిఖీలు చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ, గ్రామాల్లో ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదని, ఓట్ల లెక్కింపు రోజు, తరువాత రెండురోజులు ఏవిధమైన ఊరేగింపులు, ప్రదర్శనలు చేయ రాదన్నారు. గ్రామాల్లో అందరూ సంయమనం పాటించి ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, పేలుడు పదార్థాలు, మారణాయుధాలు, బాణాసంచా అక్రమంగా నిల్వఉంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా గ్రామాల్లో సోదాలు చేసి సరైన పత్రాలు లేని 31 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై కె.శ్రీనివాస్ తెలిపారు.

పోలీసులు హద్దు మీరితే.. ఫిర్యాదు చేయండి

» పైసా ఖర్చులేదు.. 6 నెలల్లో పరిష్కారం

» పోలీసు కంప్లైంట్స్ అథారిటీ చైర్మన్ విశ్వనాథం



మీడియాతో మాట్లాడుతున్న అథారిటీ చైర్మన్ విశ్వనాథం

రాజమహేంద్రవరం,మే23(ఆంధ్రజ్యోతి): పోలీసులు విధులు దుర్వినియోగం చేసిన సందర్భాల్లో వారిపై పోలీసు కంప్లైంట్స్ అథారిటీకి బాధితులు లేదా వారి సంబంధీకులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని అథారిటీ చైర్మన్, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి ఆర్‌జే విశ్వనాథం పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని అథారిటీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. కాకినాడ, తూర్పుగోదావరి, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల పరిధిలోని కానిస్టేబుళ్ల దగ్గర నుంచి డీఎస్పీ స్థాయి వరకూ వచ్చే ఫిర్యాదులపై విచారణ చేపట్టే అధికారం రాజమహేంద్రవరం కేంద్రంగా పనిచేస్తున్న అథారిటీకి ఉందన్నారు. గుంటూరులో ఉన్న రాష్ట్రస్థాయి అథారిటీకి ఎస్పీ నుంచి డీజీ వరకూ అధికార పరిధి ఉందన్నారు. తమ పరిధిలోని ఏదైనా జిల్లాకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వస్తే అక్కడికే వెళ్లి విచారణ చేపడతామని చెప్పారు. ఫిర్యాదుదారులు dpcaraja-mahendravaram@gmail.com మెయిల్ ద్వారా లేదా 99484 64363 నెంబరుకు వాట్సాప్ ద్వారా లేదా పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ, వైటీసీ, బొమ్మూరు, రాజమహేంద్రవరం రూరల్‌కి రిజిస్టరు పోస్టు ద్వారా తమ అర్జీలను పంపించవచ్చని తెలిపారు. తమ కార్యాలయానికి వచ్చి నేరుగా సమస్యను తెలిపి ఫిర్యాదు అందజేయవచ్చన్నారు. కస్టడీలో మరణించడం, అత్యాచారం, కస్టడీలో తీవ్రగాయాలు కావడం, భూకబ్జాలు, సివిల్ తగాదాల్లో కల్పించుకోవడం, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించి వ్యక్తులను ఇబ్బంది పెట్టడం వంటి వాటిపై ఘటన జరిగిన రోజు నుంచి ఏడాది లోగా తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. దీనికి ఎలాంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గరిష్ఠంగా ఆరునెలల్లోగా విచారణ పూర్తి చేసి సదరు ఉద్యోగి విధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని రుజువైతే చర్యలకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామన్నారు. పోలీసులపై ఫిర్యాదు చేస్తే వారితో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయం అవసరం లేదన్నారు. అథారిటీ ఏర్పాటైన తర్వాత 14 ఫిర్యాదులపై విచారణ జరిపి 10 కేసులకు పరిష్కారం చూపించామన్నారు. 4 కేసుల విచారణ వివిధ దశల్లో ఉందన్నారు. అథారిటీపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అథారిటీ సభ్యులు విశ్రాంత స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎం.జితేంద్ర, విశ్రాంత అడిషనల్ ఎస్పీ బి.లక్ష్మీనారాయణ,సీనియర్ న్యాయవాది సీహెచ్ మన్మధరావు పాల్గొన్నారు.

ఆర్వోలను బెదిరిస్తుంటే సీఎస్ ఏం చేస్తున్నట్టు!

» దేవినేని ఉమా ధ్వజం

గొల్లపూడి, మే 23: పోలింగ్ రోజు సహకరించనందున కౌంటింగ్ రోజు మీ అంతు చూస్తామంటూ వైసీపీ మూకలు ఆర్వోలను బెదిరిస్తుంటే సీఎస్ ఏంచేస్తున్నట్టని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చలో మాచర్లకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం పోలీసులు ఉమాను హౌస్ అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎస్ ఆధ్వర్యంలో పనిచేసే సిబ్బందికే రక్షణ లేకుండా పోయిందంటే ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. నైతిక బాధ్యత వహించి తక్షణం తప్పుకోవాలని డిమాండ్ చేశారు. పిన్నెల్లిపై 10 సెక్షన్లతో కేసులు నమోదు చేశామని సీఈవో చెప్పినా.. సిగ్గు లేకుండా మంత్రి అంబటి, కాసు కృష్ణా మహేశ్వర రెడ్డి తప్పు బడుతున్నారంటే వారికి సిగ్గుందా అని ప్రశ్నించారు. సీఈవో ప్రకటనను తప్పుదోవ పట్టించే విధంగా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడుతున్నారంటే కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా జరిపిస్తారా అన్న అనుమానం కలుగుతోందన్నారు.



ఓటమి భయంతోనే.. : రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : ఓటమి భయంతోనే వైసీపీ ఎమ్మెల్యేలు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని, ఈవీఎంలను ధ్వంసం చేసిన వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై తక్షణం చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. గురువారం రవీంద్ర మీడియాతో మాట్లాడారు. జూన్ మొదటి వారంలో భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని కొల్లు రవీంద్ర అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల ఆగడాలకు చెక్‌పెడతామన్నారు.



ఎఫికాన్ పురుగుమందును ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

బీఏఎస్ఎఫ్ సరికొత్త ఉత్పాదన ఎఫికాన్

» విజయవాడలో ఉత్పత్తుల ఆవిష్కరణ

భవానీపురం, మే 23 : వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జర్మనీకి చెందిన పురుగుమందుల కంపెనీ బస్ఫ్(బీఏఎస్ఎఫ్) అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిశోధనతో రూపొందించిన సరికొత్త ఉత్పాదన 'ఎఫికాన్'ను విజయవాడ నగరంలోని హోటల్ ఫ్రైడ్ మాధవ్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జింగ్ క్వింగ్ బి-వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ ఆసియా పసిఫిక్, గిరిధర్ రానువా, బిజినెస్ డైరెక్టర్ బీఏఎస్ఎఫ్ ఇండియా లిమిటెట్ శశికిరణ్ లింగం, రీజనల్ పోర్టుఫోలియో మేనేజర్ ఇన్‌సెక్టిసైడ్స్, ఆసియా పసిఫిక్, ప్రశాంత్ జోషి, హెడ్ మార్కెటిగ్ మేనేజ్‌మెంట్ బీఏఎస్ఎఫ్ ఇండియా లిమిటెడ్ నీలేష్ రావూల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజినెస్ డైరెక్టర్ గిరిధర్ రానువా మాట్లాడుతూ, అందరి ఆదరాభిమానాలతో బీఏఎస్ఎఫ్ వ్యాపారం ఎంతో వృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన కాలంలో బీఏఎస్ఎఫ్ ఉత్పాదనలు మార్కెట్లో రారాజుల్లాగా నిలిచాయన్నారు. మార్కెటింగ్ మేనేజర్ భార్గవరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత నూతన శ్రేణుల్లో 'ఎఫికాన్' అద్భుతమైన కీటకనాశని అని, ప్రపంచ సస్యరక్షణ పరిశోధనల్లో 'ఎఫికాన్' కొత్త శకాన్ని ప్రారంభిస్తుందన్నారు. బిజినెస్ యూనిట్ లీడ్ రమేష్‌బాబు మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం రీసెర్చ్, డెవలప్‌మెంట్ కోసం రూ.8వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. హెడ్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ ప్రశాంత్ జోషి మాట్లాడుతూ, 'ఎఫికాన్' కీటకనాశిని పత్తి, మిరప, వంగ, టమాటా, కీరదోస పంటలను ఆశించే తెల్లదోమ, పచ్చదోమ, పేనుబంక సమస్యల నుంచి పంటలను దీర్ఘకాలం రక్షిస్తూ అధిక దిగుబడి సాధించడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో డీలర్లు, కంపెనీ ప్రతినిధులు, బీఏఎస్ఎఫ్ ఇండియా ప్రతినిధులు శ్రీనివాస్ నూత, రాకేశ్‌కుమార్, రమేశ్, మనోజ్‌కుమార్, వినయ్ ప్రభాత్, మాలంపాటి రమేశ్‌లు పాల్గొన్నారు.

డీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గన్నవరం, మే 23 : డిఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్‌లో 2024-25 విద్యాసంవత్సరానికి ఉపాధ్యాయ ట్రైనింగ్‌కు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు హెల్పింగ్ హ్యాండ్స్ డిఈడీ స్పెషల్ టీచర్ ట్రైనింగ్ కళాశాల కార్యదర్శి సంకాబత్తుల రజిత తెలిపారు. గురువారం స్థానిక కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రత్యేక విద్యలో డీఈడీ చదివితే చిన్న వయస్సులోనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారు ఈ కోర్సుకు అర్హులని తెలిపారు. ఓసీ విద్యార్థులకు 50శాతం ఎస్సీ, బీసీ, ఈడబ్ల్యూసీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులకు 45శాతం ఇంటర్‌లో మార్కులు వచ్చిన వారు స్పెషల్ డిఈడీ చేయవచ్చన్నారు. బీఈడీ చేసిన వారు స్పెషల్ ఎడ్యుకేషన్ డిఈడీ చేస్తే స్పెషల్ బీఈడీతో సమానమన్నారు. మెరిట్ ప్రకారం సీట్లు కేటాయించటం జరుగుతుందన్నారు. జూన్ 14 చివరి తేదీ అని, ఆసక్తి ఉన్న విద్యార్థులు 91549-47771, 91008-74698 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

తుక్కు.. తుక్కు..

(5వ పేజీ తరువాయి)

తక్కువ ఖర్చుతో నాణ్యమైన స్పేర్స్‌ను కొనాలన్నది దీని సారాంశం. కంపెనీలు నష్టపోతూ స్పేర్స్‌ను తక్కువ ధరకు ఎక్కడైనా ఇస్తాయా? ఒకవేళ తక్కువ ధరకే కావాలనుకుంటే ఆ క్వాలిటీ వస్తుందా? అనే ప్రశ్నలకు ఆర్టీసీ అధికారులే సమాధానం చెప్పాలి. వాస్తవంగా బస్సులను కండీషన్‌లో ఉంచాలంటే ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్ (ఓఈఎం) స్పేర్స్‌నే ఉపయోగించాలి. అంటే ఏ కంపెనీ బస్సులైతే, ఆ కంపెనీకి సంబంధించిన స్పేర్స్‌నే ఉపయోగించాలి. కానీ, నాణ్యత లేని డూప్లికేట్ స్పేర్స్‌ను కొంటున్నారు. ఆఖరుకు టైర్లను కూడా కొనట్లేదు. పదేపదే రీ బటన్ వేసి వాడుతున్నారు. కూలెంట్ ఆయిల్స్ సరఫరా ఉండట్లేదు. అందుబాటులో ఉన్న అరకొర కూలెంట్ ఆయిల్ కూడా సరిపోని పరిస్థితి. దీంతో రేడియేటర్లు హీటెక్కి, బస్సులు ఓవర్ హీట్‌కు గురవుతున్నాయి. దీనివల్ల అగ్నిప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. రేడియేటర్లు పేలిపోతున్నాయి. ఏలేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గన్నవరం వచ్చిన సందర్భంలో రేడియేటర్ బ్లాస్ట్ అయ్యింది. దీనివల్ల డ్రైవర్ చర్మం కాలిపోయింది. ఇక కాలుష్యాన్ని అరికట్టడానికి బస్సుల్లో క్యాటలిక్ కన్వర్టర్స్ అవసరం ఉంది. ఇవి బయటకు ఉత్పత్తి చేసే పొగను శుద్ధి చేసి కాలుష్య కారకాలను నియంత్రిస్తాయి. క్యాటలిక్ కన్వర్టర్లను ఏర్పాటు చేయకపోవటం వల్ల నగరంలో సీఎన్‌జీ బస్సుల ద్వారా విడుదలవుతున్న పొగతో తీవ్ర వాయుకాలుష్యం ఏర్పడుతోంది. ఇవేకాకుండా రబ్బరు బెల్టులు, ఎలక్ట్రికల్ బోర్డులు, అనేక స్పేర్స్ కొరత వల్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

లోటస్ లోపల..!

(5వ పేజీ తరువాయి)

ఈ కేసులో పూర్ణపై కేసు నమోదైంది. అతన్ని అప్పట్లో అరెస్టు చేసి జైలుకు కూడా పంపారు. ఆ తర్వాత రాజకీయ అండతో బయటకు వచ్చాడు. సుమారు ఏడాదిలో నగరంలోనే ఈ బుకీల బారిన పడి సుమారు అరడజను మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా వీరి బాధితుల సంఖ్య వందల్లోనే ఉంది. పూర్ణ, వాసు అన్ని తరహా బెట్టింగ్‌ల్లో సిద్ధహస్తులు. దీంతో అనతికాలంలోనే కోట్లాది రూపాయలు ఆర్జించారు. పూర్ణ లోటస్‌లో రూ.3 కోట్ల విలువచేసే విల్లా, బెంగళూరులో మూడు విల్లాలను కూడా కొన్నాడు. గాంధీనగర్, సత్యనారాయణపురంలో సుమారు రూ.10 కోట్ల విలువైన ఆస్తులు కొన్నట్టు అతని సన్నిహితులు చెబుతున్నారు. ఇటీవల గాంధీనగర్‌లోని శాంతి థియేటర్ సమీపంలో సుమారు రూ.7 కోట్ల విలువైన భవనాన్ని కొనుగోలు చేసి భారీ కాంప్లెక్సు నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. లోటస్‌తో పాటు పాత బస్టాండ్ సమీపంలో బందరురోడ్డులోని ఓ హోటల్‌ను బెట్టింగ్‌లకు కేంద్రంగా మార్చుకున్నారు.

అధికార పార్టీ ఎమ్మెల్యేతో వ్యాపారాలు

పూర్ణకు విజయవాడకు చెందిన మాజీమంత్రి, ఆయన అనుచరులతో పాటు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేతోనూ మంచి సంబంధాలు ఉన్నట్టు సమాచారం. ఇద్దరూ ఒకే సామాజికవర్గం వారు కావడంతో బెట్టింగ్‌ల్లో సంపాదించిన సొమ్మును వ్యాపారాల్లో పెడుతుంటారు. తూర్పుగోదావరి జిల్లాలో విలువైన భూములను, ఫాంహౌస్‌లను కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అందులోని ప్రముఖులతో పరిచయాలు ఏర్పాటు చేసుకుని, పార్టీకి నిధులు ఇస్తూ, తన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు రాకుండా చూసుకోవడం పూర్ణ నైజం. ఇతను బుకీగానే కాకుండా కేసినోల నిర్వహణలోనూ ఆరితేరాడని చెబుతారు.

ఎంఈవో, హెచ్ఎంలపై వేటు

» సస్పెండ్ చేస్తూ ఆర్జేడీ ఉత్తర్వులు


జగ్గయ్యపేట, మే 23 : లైంగిక వేధింపుల అభియోగంపై జగ్గయ్యపేట ఎంఈవో ఎల్ చిట్టిబాబును కాకినాడ ఆర్జేడీ జి.నాగమణి సస్పెండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలు, టీచర్లు, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకుల ఫిర్యాదులపై జగ్గయ్యపేట బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.వాణిని సస్పెండ్ చేశారు. జగ్గయ్యపేట ఎంఈవో చిట్టిబాబు తనను లైంగికంగా వేధిస్తున్నాడని బాలికల హైస్కూల్ హెచ్ఎం వాణి చేసిన ఫిర్యాదుపై గత నెల 30న జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు విచారించారు. గతంలో హెచ్ఎం వాణిపై మధ్యాహ్న భోజన పథకంలో అవకతకవలపై నందిగామ డీవైఈవో, డీఈవో సుబ్బారావు విచారణ జరిపారు. డీఈవో నివేదిక ఆధారంగా కాకినాడ ఆర్జేడీ నాగమణి బుధవారం ఇరువురిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఎంఈవో చిట్టిబాబును తన అనుమతి లేకుండా జగ్గయ్యపేట హెడ్ క్వార్టర్ విడిచి బయటకు వెళ్లకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇరువురి సస్పెన్షన్ వ్యవహారం నియోజకవర్గంలో కలకలం రేపింది.

స్క్రాప్ వ్యాపారిపై కేసు నమోదు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

చిట్టినగర్, మే 23 : స్క్రాప్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టించుకుని ముఖం చాటేసిన వ్యాపారిపై కొత్తపేట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. గుంటూరు జిల్లా నులుకపేటకు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఫహీం తన స్నేహితుడు ఎండీ ఇక్బాల్‌తో కలిసి స్క్రాప్ వ్యాపారం చేస్తున్నట్టు చెప్పి పలువురి వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.9లక్షల నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. పెట్టుబడిదారులకు లాభం ఇవ్వకపోగా ఎప్పుడు అడిగినా సరుకు అమ్మేశానని చెప్పి నకిలీ డీడీలను ఇచ్చాడు. దీనిపై బాధితుడు ఎండీ అక్బర్ ఇమ్రాన్ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఉసురు తీసిన ఈత సరదా



మద్దూరు (కంకిపాడు), మే 23 : ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన ఘటన మద్దూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెనమలూరు మండలం తాడిగడప గ్రామంలో నివాసముంటున్న నాగరాజుకు ఇద్దరు సంతానం. చిన్న కుమారుడు కార్తీక్ (12) వేసవి సెలవలు కావడంతో వారం రోజుల క్రితం కంకిపాడు మండలం మద్దూరులోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. గురువారం ఉదయం 10 గంటల సమయంలో మిత్రులతో కలిసి కృష్ణా నదీతీరంలో ఈతకు వెళ్లాడు. స్నానం చేస్తుండగా కార్తీక్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. స్థానికులు కార్తీక్ కోసం నదిలో గాలించారు. కొద్ది సేపటికి కార్తీక్ మృతదేహాన్ని బయటకు తీశారు. తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్టు ఎస్సై డి.సందీప్ తెలిపారు.

దిగుడుబావిలో ఈతకు దిగి..



జగ్గయ్యపేట, మే 23 : స్నేహితులతో సరదాగా గడిపేందుకు వచ్చి దిగుడు బావిలో పడి అనంతలోకాలకు వెళ్లిన యువకుడి ఘటన బలుసుపాడు గ్రామంలో జరిగింది. పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల గ్రామానికి చెందిన జూపుడి కార్తీక్ (18) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం బలుసుపాడు గ్రామానికి చెందిన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్నారు. ఎండగా ఉండటంతో పొలాల్లో ఉన్న దిగుడు బావిలో ఈత కొట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. స్నేహితులకు ఈత రాకపోవటంతో సమీపంలో ఉన్న రైతులను పిలిచేసరికి మృతి చెందాడు. చిల్లకల్లు పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని విచారించి కేసు నమోదు చేశారు.

అప్పుల బాధతో యువకుడు..

జగ్గయ్యపేట : షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన వై.గోపిరెడ్డి (30) బుధవారం రావికంపాడులో చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్టు చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. లారీ క్లీనర్‌గా పనిచేసే గోపిరెడ్డి వ్యసనాలకు బానిసై అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక, కుటుంబాన్ని పోషించలేక ఉరి వేసుకున్నట్టు పోలీసులు చెప్పారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో గురువారం పోస్ట్‌మార్టమ్ నిర్వహించారు.

కొడాలి నానికి స్వల్ప అస్వస్థత!

గుడివాడ : స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో నందివాడ మండల నేతలతో మాట్లాడుతుండగానే సోఫాలో కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన నాని గన్‌మెన్‌లు వైద్యులకు సమాచారమందించగా.. ప్రథమ చికిత్స అనంతరం నాని కోలుకున్నట్టు వైసీపీ నేతలు పేర్కొన్నారు. షుగర్ లెవల్స్ పెరగడంతో ఆయన అస్వస్థతకు గురయ్యారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. నాని సోఫాలో కూర్చుని ఫోన్‌చూస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో సెమీస్‌కు కృష్ణా జట్టు

విజయవాడ స్పోర్ట్సు, మే 23 : మారిస్ స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ యూత్ అంతర్ జిల్లాల(రాష్ట్రస్థాయి)బాలబాలికల బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు తుది దశకు చేరాయి. లీగ్ పోటీలు గురువారం హోరాహోరీగా సాగాయి. ఆతిథ్య ఉమ్మడి కృష్ణా జట్టు సెమీస్‌కు చేరింది. టోర్నీ శుక్రవారం ముగియనుంది.

లీగ్ మ్యాచ్‌ల ఫలితాలు : బాలుర విభాగంలో గుంటూరు-శ్రీకాకుళంపై 44-30, అనంతపురం- కృష్ణాపై 65-44, తూర్పుగోదావరి-వైజాగ్‌పై 48-26, బాలికల విభాగంలో పశ్చిమగోదావరి- వైజాగ్‌పై 54-28, చిత్తూరు-శ్రీకాకుళంపై45-22, గుంటూరు-కడపపై 53-12, కృష్ణా-వైజాగ్‌పై 50-08 తేడాతో విజయం సాధించాయి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	152, 161, 172
చికెన్ విత్ స్కిన్	296
చికెన్ స్కిన్‌లెస్	306



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.40

బీసీజీ టీకాతో క్షయ నిర్మూలన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 23: క్షయవ్యాధి (టీబీ) నిర్మూలనే లక్ష్యంగా వయోజనులకు బీసీజీ టీకా వేస్తున్నామని హెల్త్ సూపర్‌వైజర్ సరదా తెలిపారు. రంగన్నగూడెం సచివాలయంలో గురువారం టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. టీబీ వచ్చే అవకాశముందని గుర్తించిన వారికి, 60 ఏళ్ల పైబడిన వారికి, పొగతాగే వారికి, టీబీ వ్యాధిగ్రస్తులతో కలిసి ఉన్నవారికి ముందుగా బీసీజీ టీకా వేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు గ్రామంలో 24మంది వయోజనులకు టీకా వేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జాస్మిన్‌రాణి, ఆశావర్కర్లు నాగలలిత, కుమారి పాల్గొన్నారు.

రేపే విడుదల
కంకిపాడు:
శ్రీవిజయలక్ష్మీ టాకీస్
2K 3D A/C dts



రోజూ 4 ఆటలు:
11-30AM, 02-45PM
06-30PM, 09-45PM



విజయవాడ : అప్సర	పాయకాపురం : తారాస్క్రీన్స్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	మచిలీపట్నం : రామరాజు
ఎం.జి.రోడ్డు : లైలా INOX	గుడివాడ : భాస్కర్‌కాంప్లెక్స్
లబ్బీపేట : పీవీపీ సినీపోలీస్	ఉయ్యూరు : శాంతి
లబ్బీపేట : పీవీఆర్ సినిమాస్	కైకలూరు : మాగంటి
బెంజసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	నూజివీడు : సత్యనారాయణ
పటమట : LEPL INOX	ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	నందిగామ : విజయ
వనిటౌన్ : సౌమ్య	తిరువూరు : వెంకటేశ్వరప్యాలెస్

G3 Movies LLP release



విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరివెంకట్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	గుడివాడ : జి3సింధూర
విజయవాడ : మిరాజ్‌సినిమాస్	అవనిగడ్డ : వెంకటేశ్వర
ఎం.జి.రోడ్డు : లైలా INOX	కైకలూరు : జి3విజయలక్ష్మీ
లబ్బీపేట : పీవీపీ సినీపోలీస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
లబ్బీపేట : పీవీఆర్ సినిమాస్	గన్నవరం : శాంతి
బెంజసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	హనుమాన్‌జంక్షన్ : కెఎస్‌టాకీస్
పటమట : LEPL INOX	నూజివీడు : ద్వారకసినిమాస్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	ఇబ్రహీంపట్నం : బాలాజీఐకానియా
వనిటౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్	కొండపల్లి : శివకృష్ణ
భవానీపురం : స్వాతి	కంచికచర్ల : శ్రీనివాస
పాయకాపురం : తారాస్క్రీన్స్	నందిగామ : జి3మయూరి
కానూరు : శ్రీవిజయలక్ష్మీ	జగ్గయ్యపేట : జి3కమల
పోరంకి : శ్రీవెంకటకృష్ణ	మైలవరం : సంఘమిత్ర
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మీ	తిరువూరు : న్యూప్యాలెస్
ఉయ్యూరు : జి3శ్రీనివాస	విస్సన్నపేట : వెంకటేశ్వర
చల్లపల్లి : సాగర్	గంపలగూడెం : రామమోహన్

G3 Movies LLP release

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించం
- 4, 5, 6 తేదీల్లో ర్యాలీలకు అనుమతి లేదు
- ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సహకరించండి
- రాజకీయ పార్టీల ప్రతినిధులు, సోషల్ మీడియా అడ్మిన్లతో సమావేశంలో గన్నవరం డీఎస్పీ జయసూర్య



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ జయసూర్య

హనుమాన్‌జంక్షన్, మే 23: ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అనుచిత వ్యాఖ్యల పోస్టులు పెట్టినా చట్టరీత్యా చర్యలు తప్పవని గన్నవరం డీఎస్పీ ఆర్.జయసూర్య హెచ్చరించారు. ఎన్నికల కోడ్, 144 సెక్షన్ అమలులో ఉందని, కౌంటింగ్ ముగిసి, ఎన్నికల ప్రక్రియ శాంతియుత వాతావరణంలో సజావుగా పూర్తయ్యేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని ఆయన కోరారు. గురువారం స్థానిక కాకాని కల్యాణ మండపంలో సీఐ ఏఎన్ నరసింహమూర్తి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సోషల్ మీడియా అడ్మిన్లు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున ప్రజాశాంతికి భంగం కలగకుండా ఉండేలా ముందుగానే అవగాహన కల్పిస్తున్నామన్నారు. జూన్ 4, 5, 6 తేదీల్లో రాజకీయపరమైన ర్యాలీలకు అనుమతిలేదని ఆయన స్పష్టంచేశారు. రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో తమ కార్యకర్తలకు కూడా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు అవాంఛనీయ ఘటనలకు తావిచ్చేలా, ఇతరులను కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులను పెడితే, వాటికి అడ్మిన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జూన్ 6 వరకు నమోదయ్యే క్రిమినల్ కేసులన్నింటిని ప్రత్యేకంగా పరిగణించి, ఈసీ పర్యవేక్షణలో ఆ కేసులన్నింటిలో శిక్షపడేలా ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ట్రైనీ డీఎస్పీ శ్రీవేద, ఎస్సైలు జనార్దన్, అర్జమ్మ, చిరంజీవి, రాజకీయ పార్టీల నాయకులు, సోషల్ మీడియా అడ్మిన్లు పాల్గొన్నారు.

వీఎన్‌పురం కాలనీలో కార్డన్‌సెర్చ్



వీఎన్‌పురం కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న సీఐ ప్రసాద్



తాడిగడప ఇందిరానగర్ కట్టపై నిర్వహించిన కార్డన్‌సెర్చ్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలతో పోలీసులు

గన్నవరం, మే 23: శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డన్‌సెర్చ్ చేస్తున్నామని సీఐ ప్రసాద్ తెలిపారు. మండలంలోని కేసరపల్లి శివారు వీఎన్‌పురం కాలనీలో గురువారం తెల్లవారుజాము నుంచి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించారు. వాహనాల రికార్డులు పరిశీలించారు. ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు. ఎవరెవరు, ఎప్పటి నుంచి ఉంటున్నారు అని వివరాలు తెలుసుకున్నారు. అనుమానితుల సమాచారాన్ని పోలీసులకు ప్రజలు ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డులు సరిగా లేని 21 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. గన్నవరం ప్రాంతంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని తెలిపారు. 4, 5, 6 తేదీల్లో విజయోత్సవ ర్యాలీలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదన్నారు. మీటింగ్‌లు, ఇతరత్రా ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గన్నవరం, ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

తాడిగడప ఇందిరా నగర్ కట్టపై 25 వాహనాలు స్వాధీనం

పెనమలూరు: మండలంలోని తాడిగడప ఇందిరానగర్‌కట్టపై కార్డెన్‌సెర్చ్ చేసి, 25 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ టీవీవీ రామారావు గురువారం తెలిపారు. ఇందిరానగర్ కట్టపై ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల కోసం గాలించినట్లు ఆయన తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు ఎవ్వరూ ఆశ్రయం ఇవ్వకూడదని, అనుమానాస్పద వ్యక్తుల సంచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

పంటకాల్వల్లో పూడిక తీయాలి



ఉయ్యూరులో తూటుకాడ, గుర్రపుడెక్కతో పూడుకుపోయిన పంటకాల్వను చూపుతున్న కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

ఉయ్యూరు, మే 23: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతోందని, పంటకాల్వల్లో పూడికతీత పనులు త్వరితగతిన ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉయ్యూరులో పూడుకుపోయిన పంటకాల్వలను కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వీరమాచినేని జ్యోతితో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఖరీఫ్ ప్రారంభం కాబోతున్నా పంటకాల్వలు పూడికతీత, అభివృద్ధి పనులకు నోచుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. గత జూలైలో కురిసిన అధిక వర్షాలకు పొలాల్లో నీరు నిలిచి కాల్వల ద్వారా మురుగు పోక జిల్లాలో అనేక ప్రాంతాల్లో పొలాలు ముంపు బారిన పడ్డాయన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉయ్యూరు, శివారు ప్రాంతాలు కాటూరు, కడవకొల్లు, గండిగుంట పరిధిలో రియల్ ఎస్టేట్, అపార్ట్‌మెంట్లు, నూతన భవన నిర్మాణాల వలన మురుగు కాల్వలు పూడ్చేయడంతో మురుగు పోయే మార్గం లేకుండా పోయిందన్నారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందే మురుగు, పంటకాల్వల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి, నిధులు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కౌలురైతు సంఘం మండలాధ్యక్షుడు నెమ్మాది కనకరావు పాల్గొన్నారు.



పెరికీడులో వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన చింతల రవికుమార్‌కు ఆర్థికసాయం అందించి, పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

కార్యకర్తలకు అండగా టీడీపీ: యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 23: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయం కోసం ఎన్నికల్లో పనిచేసిన ప్రతి కార్యకర్తకు టీడీపీ అండగా ఉంటుందని ఆపార్టీ గన్నవరం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. పెరికీడులో ఇటీవల వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన చింతల ప్రవీణ్‌కుమార్‌ను గురువారం స్థానిక టీడీపీ నాయకులు పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను యార్లగడ్డ ఫోన్‌లో పరామర్శించారు. ఎంపీటీసీ మాజీ సభ్యురాలు బేతాళ ప్రమీలారాణి, గొట్టాపు ప్రవీణ్‌కుమార్, సింగవరపు ప్రసాద్, మజ్జి రమేష్, సురేష్, కొత్తూరి రేఖ, మక్కెన గిరిబాబు పాల్గొన్నారు.

పోరంకి అల్లర్లపై ఈసీ దృష్టి పెట్టాలి

- ఎన్నికల రోజున గొడవలకు వైసీపీ గూండాలే కారణం
- వారిని వదిలేసి టీడీపీ శ్రేణులపై కేసులు దారుణం
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీడీపీ నాయకులు

పెనమలూరు, మే 23: "టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులకు ఎన్నికల్లో ఓట్లు అధికంగా పోలవుతున్నాయన్న అక్కసుతో పోలింగ్ రోజున పోరంకి ఎన్నికల కేంద్రం వద్ద అకారణంగా గొడవలు, దాడులకు దిగి ఓటర్లను వైసీపీ గూండాలు భయభ్రాంతులకు గురి చేశారు. వారిని వదిలేసి టీడీపీ శ్రేణులపైన పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఇది దారుణం. పోలీసుల పక్షపాత వైఖరికి ఇది అద్దం పడుతోంది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ అనంతర హింసపై సిట్‌ను ఏర్పాటు చేసిన ఎన్నికల సంఘం పోరంకి అల్లర్లపైనా దృష్టి పెట్టాలి. వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి." అని టీడీపీ నేతలు ఆచంట వెంకటచంద్ర, డీవీ సుబ్బారావు, పీతా గోపీచంద్, కొమ్మినేని వెంకటేష్, మన్నే వాసు, మన్నే శ్రీనివాస్, మండవ భార్గవ్ కోరారు. గురువారం పోరంకి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోలింగ్ కేంద్రం వద్దకు మైలవరం, పెడన, కృష్ణలంక నుంచి గూండాలను తీసుకొచ్చి, దాడులు చేయించి, ఉద్రిక్త పరిస్థితులకు కారణమైన జోగి రమేశ్, అతని తనయులపై కేసులు నమోదు చేయకుండా టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నంబరు ప్లేట్లులేని కార్లలో మారణాయుధాలతో పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వైసీపీ గూండాలను నియంత్రించాల్సిన పోలీసులు వారు సృష్టించిన భయానక వాతావరణాన్ని చోద్యం చేశారని ఆరోపించారు. తాడిగడప శ్రీనివాసనగర్ కట్ట పోలింగ్ కేంద్రం వద్ద మహిళలను వైసీపీ నాయకులు కులం పేరుతో దూషించారన్నారు. మంత్రి జోగి సోదరుడు సాలిపేట పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ మహిళా ఏజెంటుపైకి ఇరవై మంది వైసీపీ గూండాలతో దాడికి ప్రయత్నించడం సీసీ కెమెరాల్లో రికార్డైనా పోలీసులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పోరంకి పోలింగ్ కేంద్రం వద్ద వైసీపీ అరాచకాలు రాష్ట్ర ప్రజలంతా చూసినా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందన్నారు.



చలసాని ఆంజనేయులుకు సన్మానం చేస్తున్న కాకులపాడు గ్రామస్థులు

పాడిరైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 23: పాడిరైతుల ఆర్థికాభివృద్ధే కృష్ణా మిల్క్ యూనియన్ ధ్యేయమని ఆ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. యూనియన్ చైర్మన్‌గా చలసాని పదవి చేపట్టి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా కాకులపాడు పాలసొసైటీ ఆవరణలో గ్రామస్థులు బుధవారం రాత్రి ఆయనకు పౌరసన్మానం చేశారు. భారీ గజమాలతో సత్కరించారు. కాకులపాడులో రైతు కుటుంబంలో పుట్టిన చలసాని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్‌గా ఎదగడం అభినందనీయమని గ్రామ ప్రముఖులు కొనియాడారు. నాణ్యతకు మారుపేరైన విజయ పాల ఉత్పత్తులను ప్రజలకు అందించేందుకు పూర్తి ఆటోమేషన్‌తో వీరవల్లి వద్ద ప్రాజెక్ట్ కామధేను ఏర్పాటు చేయడంలో పాడి రైతుల సహకారం మరువలేనిదని చలసాని అన్నారు. స్వగ్రామాభివృద్ధికి సహకారమందించేందుకు ఎప్పుడూ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ కాజప్రసాద్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చలసాని పూర్ణబ్రహ్మయ్య, పొట్లూరి ప్రసాద్, చలసాని శ్రీనివాస్, జాస్తి భూపతిరావు, వీరపనేని రాజా, వాసు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గన్నవరం, మే 23: వీరపనేనిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో 33/11కేవీ విద్యుత్ సరఫరాను శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు ఒక ప్రకటనలో తెలిపారు. శేషసాయి గార్డెన్, ఐటీఐ కాలేజ్ రోడ్డు, బీబీగూడెం, స్లేట్ స్కూల్, వీరపనేనిగూడెం, తెంపల్లి, బల్లిపర్రు, మెట్లపల్లి, కంద్రిక, కొత్తగూడెం, చిక్కవరం, చింతగుంట, గొల్లనపల్లి ప్రాంతాల్లో సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



కోదండ రామాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

హనుమాన్‌జంక్షన్, మే 23: ఏలూరు రోడ్డులోని తిమ్మనీడు కోదండరామాలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి ఆలయ పాలక మండలి చైర్మన్ బెజవాడ శ్రీరామ్మూర్తి పర్యవేక్షణలో అర్చకుడు నల్లపాటి హయగ్రీవాచార్యులు అభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి వైస్ చైర్మన్ బెజవాడ రమేష్, కార్యదర్శి రాజులపాటి సత్యనారాయణ, సగ్గుర్తి రాంబాబు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా గుబ్బల మంగమ్మ జాతర

ఉయ్యూరు: కాటూరు రోడ్డు హనుమాన్‌నగర్‌లో గుబ్బల మంగమ్మ ఆలయంలో గురువారం అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఉయ్యూరు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పాలపొంగళ్లతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

రేపు దేవస్థానం భూముల కౌలు వేలం

ఉంగుటూరు, మే 23: దేవదాయ శాఖ ఆధీనంలోని వెల్దిపాడు, ఉంగుటూరు, ఆత్కూరు గ్రామాల్లోని దేవస్థానం భూములను మూడేళ్ల పాటు కౌలుకు ఇచ్చేందుకు ఈనెల 25న ఆయా దేవాలయాల ప్రాంగణాల్లో దేవదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయాల కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఉదయం 10గంటలకు వెల్ది పాడు వేణుగోపాలస్వామి దేవస్థానం పరిధిలోని 13.76 ఎకరాలకు వేలం నిర్వహిస్తామని, రూ.వెయ్యి నుంచి రూ.3వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. 12 గంటలకు ఉంగుటూరు వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 2.67ఎకరాల భూములకు నిర్వహించే వేలంలో పాల్గొనేవారు రూ.3 వేలు, మధ్యాహ్నం 2 గంటలకు ఆత్కూరు చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయానికి చెందిన 11.16ఎకరాల భూములకు జరిపే వేలంలో పాల్గొనేవారు రూ.వెయ్యి నుంచి రూ.5 వేలు, మధ్యాహ్నం 3గంటలకు అదే గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి చెందిన 8.09 ఎకరాలకు నిర్వహించే వేలంలో పాల్గొనేవారు రూ.8 వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. దేవస్థానానికి బకాయి ఉన్నవారు, వారసులు, ఇతర లావాదేవీలు ఉన్నవారు వేలంలో పాల్గొనేందుకు అనర్హులని తెలి రు. పాటదారుడు తన ఆర్థిక స్థితిగతులను తెలిపే ఒరిజినల్ దస్తావేజులు, టైటిల్‌డీడ్, పాస్‌బుక్‌లు హామీగా పెట్టాలని, ఎకరం భూమికి తక్కువ కాకుండా హామీ పత్రం ఇవ్వాలని పేర్కొన్నారు. హెచ్చుపాటదారుడు తాను పాడుకున్న మొత్తంలో సగం సొమ్మును పాట ముగిసిన వెంటనే చెల్లించాలని ఈవో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

PLOT FOR SALE

» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో CRDA Approved Open Plots అందుబాటు ధరలలో కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999
AJB - 086048

TO - LET

» క్రీస్తులంక, SBI రోడ్, గుండుకోటయ్య వీధిలో పూర్తి ఫర్నీచర్‌తో A/C రూములు, GF లో పూర్తి బిల్డింగ్ ఆఫీసులకు, ఉద్యోగులకు, వ్యాపారులకు, ఫ్యామిలీస్‌కు అద్దె కొరకు సంప్ర. : 83099 04493
AJB - 138

WANTED

» గూడవల్లి, VJA సిటీలో అన్ని ఏరియాలలో సెక్యూరిటీ గార్డులు కావలెను. వయస్సు, చదువుతో పనిలేదు. మంచిజీతం. ఒంటరి వారికి వసతి. సెల్ : 9247271222, 9642313999
AJB - 127

» క్రీస్తులంక SBI రోడ్, గుండుకోటయ్య వీధిలో ఫ్యామిలీతో ఉండి వాచ్‌మెన్‌గా పనిచేసే వారికి ఉండటానికి రూము ఇచ్చి, జీతం ఇవ్వబడును. ఇష్టం చేసే వారికి అవకాశము. సంప్ర. : 83099 04493
AJB - 137

EDUCATION

» మంచి ఉద్యోగం కావాలా? చదవండి B.Sc. ఫోరెన్సిక్ సైన్స్ / అగ్రికల్చర్ / డైరీ సైన్స్ / AI & ML; BBA; B.Voc. మెడికల్ ఇమేజింగ్ . అడ్మిషన్లకై సంప్ర : 84658 74867, మేరీ స్టెల్లా కాలేజ్, విజయవాడ.
AJB - 182328

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ.290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868.
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733.
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

OUR EXCELLENCE NOW SHAPES CAREERS



VP Siddhartha Public School now extends its renowned standards of excellence to classes XI and XII, and offers choicest courses. Students can unlock their potential with VP Siddhartha's array of advantages in teaching, infrastructure, sports facilities, and more.

Admissions open for Class XI in MPC, BiPC & MEC

VP SIDDHARTHA ADVANTAGE
- Well-equipped laboratories
- Cutting-edge computer & AI lab
- Excellent career guidance
- Sprawling cricket and football ground
- Indoor badminton & gymnastics stadium
- Expert coaching in cricket, basketball, volleyball, badminton and gymnastics



VEERAMACHANENI PADDAYYA SIDDHARTHA PUBLIC SCHOOL
(Sponsors: Siddhartha Academy of General & Technical Education, Vijayawada.)
Affiliated to Central Board of Secondary Education, New Delhi.
Mogalrajapuram, Vijayawada - 520 010. Andhra Pradesh.
P: +91-866-2471678 / 91-866-2493346
E: vpsps@yahoo.in, vpspublicschool@gmail.com

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	152, 161, 172
చికెన్ విత్ స్కిన్	296
చికెన్ స్కిన్‌లెస్	306

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.40

టెన్త్ విద్యార్థిని ఉజ్వలకు డీఈవో సత్కారం



కోడూరు : పదవ తరగతిలో 586 మార్కులు సాధించి మచిలీపట్నం డివిజన్‌లో ప్రథమ స్థానం సాధించిన స్వతంత్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యర్రారెడ్డి ఉజ్వలను జిల్లా విద్యాశాఖ తరఫున డీఈవో తాహెరా సుల్తానా జ్ఞాపిక అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. మచిలీపట్నం డీవైఈవో శేఖర్ సింగ్, కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ జాన్ సాహెబ్, కోడూరు ఎంఈవోలు టి.వి.ఎం.రామదాసు, వి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణ పాల్గొన్నారు.



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు, స్వామివారి నగరోత్సవం

వైభవంగా శ్రీకాకుళేశ్వరస్వామి కల్యాణం

ఘంటసాల : శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారిని అశ్వవాహనంపై ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. కల్యాణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గరుడ వాహనంపై భూసమేత శ్రీకాకుళేశ్వరస్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ సిబ్బంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఘంటసాల బౌద్ధస్తూపం వద్ద వేడుకల్లో బుద్ధప్రసాద్ తదితరులు



గుడివాడలోని బౌద్ధస్తూపం వద్ద బుద్ధుడి విగ్రహానికి పూజలు



పాగోలు బుద్ధవిహార్‌లో...



బిళ్లపాడు బౌద్ధ కేంద్రంలో...

మానవ మనుగడకు, శాంతికి బౌద్ధమే శరణ్యం

గౌతమ బుద్ధుడి 2568వ జయంతి కార్యక్రమంలో వక్తల ఉద్ఘాటన

ఘంటసాల : మానవ మనుగడకు, ప్రపంచ శాంతికి బౌద్ధం శరణ్యమని ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. మాఘ పౌర్ణమి సందర్భంగా గౌతమ బుద్ధుడి 2568వ జయంతిని ఘంటసాలలో గురువారం నిర్వహించారు. బౌద్ధ స్థూపం వద్ద బౌద్ధగురువు బంతేజీ, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పూజలు నిర్వహించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ బౌద్ధమతం విరాజిల్లిన గ్రామం ఘంటసాల అన్నారు. ఎన్ఆర్ఐ రంగనాథ్‌బాబు, బౌద్ధ భిక్షువు బంతేజీ వల్లే గ్రామంలో బౌద్ధమతంవిరాజిల్లుతోందన్నారు. ఘంటసాల గ్రామాన్ని హెరిటేజ్ గ్రామంగా ప్రకటించాలన్నారు. వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పర రావు, గొర్రెపాటి శ్రీనివాస్, అంబేడ్కరిస్ట్ దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

పాగోలు బుద్ధవిహార్‌లో

చల్లపల్లి : బుద్ధ జయంతిని పాగోలు బుద్ధవిహార్‌లో గురువారం నిర్వహించారు. బుద్దిస్ట్ చోడాబత్తిన ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.మధుసూదనరావు, ఉపాధ్యాయులు పాల్గొని బుద్ధుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. బుద్ధుని బోధనలు, బౌద్ధ ఉపాసన అంశాలను ఆదినారా యణ వివరించారు. బుద్ధుని 2568వ జయంతి సందర్భంగా ఆదినారాయణ పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి నందుకు ప్రిన్సిపాల్ మధుసూదనరావును సన్మానించారు.

గుడివాడ, బిళ్లపాడులో

గుడివాడ : పాత బైపాస్‌రోడ్డులోని బౌద్ధస్థూపం వద్ద గుడివాడ బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో బుద్ధుడి 2568వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత బుద్ధుని విగ్రహానికి పూజలు జరిపారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోగులమూడి రామకృష్ణ, బామ్‌సెఫ్ రాష్ట్ర నాయకులు రాజ్‌కుమార్, చంటి, యూటీఎఫ్ నాయకులు నీలం ప్రభాకర్, బీఎస్పీ నాయకులు దారం కరుణాకర్, బీసీ సంఘం నేత కె.ఎన్.రాజా, న్యాయవాది హేమంత్‌కుమార్, లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు కార్తీక్‌రామ్, కుమార్, సమీర్ బాషా, కౌశిక్ పాల్గొన్నారు. **గుడివాడ రూరల్ :** బిళ్లపాడులోని అంబేడ్కర్ సెంటర్ వద్ద గౌతమ బుద్ధుడి 2568వ జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. సత్యాన్ని సత్యంగానూ, అసత్యాన్ని అసత్యంగానూ తెలుసు కోవాలని, అజ్ఞానం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని, అసూయ, స్వార్థం స్నేహానికి హాని చేస్తాయని తెలిపారు. వీటన్నింటిని నివారించేది బౌద్ధ ధర్మం అని అన్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. వంశీ, రాజా, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.



దిడ్ల రాఘవులు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్, ప్రముఖులు

కాంగ్రెస్ నేత దిడ్ల రాఘవులుకు నేతల నివాళి

అవనిగడ్డ రూరల్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిడ్ల వీరరాఘవులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ధనేకుల మురళీమోహన్, జిల్లా అధ్యక్షుడు వింతా సంజీవరెడ్డి, అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామమూర్తి, బీమా శ్రీనివాస్, ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, లంకే ఆంజనేయ వర్మ, కోటేశ్వరరావు తదితరులు వీరరాఘవులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దిడ్ల వీరరాఘవులు పార్థివ దేహాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సందర్శించి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, పుల్లగోరు రాజేంద్రరావు, కొండవీటి మధుసూదనరావు, దాసినేని శ్రీనివాసరావు, రేపల్లె వీర రాఘవయ్య పాల్గొన్నారు.

డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ ఆంజనేయులుకు సత్కారం

గుడివాడ : డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.వి.జి ఆంజనేయులు మరిన్ని పురస్కారాలను అందుకోవాలని, సాహితీ సేవలను కొనసాగించాలని వక్తలు కోరారు. పాత మున్సిపల్ కార్యాలయంలో ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు మహానంది పురస్కార గ్రహీత ఆంజనేయులునుసత్కరించారు. ఫ్రంట్ కన్వీనర్ ప్రసాద్, రాంబాబు, మాధవరావు, గఫార్, వెంకటేశ్వరరావు, మోహన్‌బాబు, ప్రసాదరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ధర్మరాజు పాల్గొన్నారు.



డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ ఆంజనేయులను ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నేతలు


అగ్నిబాధితుడికి జనసేన ఎన్ఆర్ఐ విభాగం సాయం



అవనిగడ్డ : అవనిగడ్డలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు నామినేషన్ సందర్భంగా అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన యాసం వెంకటేశ్వరరావు కుటుంబానికి జనసేన పార్టీ ఎన్ఆర్ఐ విభాగం లక్ష రూపాయల సాయం అందజేసింది. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా వెంకటేశ్వరరావు కుటుంబానికి ఈ మొత్తాన్ని అందించారు. జనసేన ఎన్ఆర్ఐ ప్రతినిధులు పద్యాల శివరామ ప్రసాద్, మోహన కృష్ణ, సాదు మాధవ, జనసేన నేతలు మత్తి వెంకటేశ్వరరావు, రాయపూడి వేణుగోపాలరావు, చిలకలపూడి పాపారావు, గుడివాక శేషుబాబు, రాజనాల వీరబాబు, కోసూరు రత్నగోపాల్, బాదర్ల లోలాక్షుడు, టీడీపీ నేత ఘంటసాల రాజమోహనరావు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యశ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలి : రాయపూడి

అవనిగడ్డ : ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2023-24 సంవత్సరానికి ఆసుపత్రులకు ప్రభుత్వం రూ.1500 కోట్ల బకాయి పడిందని, కేవలం రూ. 350 కోట్లు మాత్రమే చెల్లించారని, దీంతో ఆసుపత్రులు సేవలు అందించలేక ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోకుండా ఉండేలా ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఇన్సూరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కూరగాయల తోటల పరిశీలన



మోపిదేవి : కూరగాయల తోటల్లో యాజమాన్య పద్ధతులు పాటించి సస్యరక్షణ చర్యలు చేపడితే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని విజయవాడ డీఆర్‌సీ కేంద్రం ఏడీఏ కె.శ్రీనివాసరావు తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న సొర, బీర తదితర కూరగాయల తోటలను ఆయన పరిశీలించారు. కూరగాయల తోటలు తిరిగి నిలబడేందుకు అవసరమైన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో హెప్సిబా రాణి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కౌంటింగ్ రోజున ఏజెంట్లు నిబంధనలు పాటించాలి

పామర్రు, మే 23 : జూన్ 4న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు ఎన్నికల సంఘం నిబంధనలు తప్పక పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవి ఆదేశించారు. ఆర్వో కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఓట్ల లెక్కింపు మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో జరుగుతుందన్నారు. ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఆర్వో కార్యాలయంలో జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ హాలులోకి సెల్‌ఫోన్లు, పెన్నులు, పెన్సిళ్లు కూడా తీసుకురాకూడదన్నారు. గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ పార్టీల విజయోత్సవాలు, ర్యాలీలు, బాణసంచా వినియోగం నిషేధమన్నారు. ఆంక్షలు ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరో డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ, గుర్తింపు కార్డులు లేకుండా ఏజెంట్లను కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించేది లేదన్నారు. ఏఆర్వో శ్రీపల్లవి, సీఐ సుభాకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



విజయవాడ : అప్సర	పామర్రు : తారాస్క్రీన్స్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	మచిలీపట్నం : రామరాజు
ఎం.జి.రోడ్డు : లైలా INOX	గుడివాడ : భాస్కర్‌కాంప్లెక్స్
లబ్బీపేట : పీవీపీ సినీపోలీస్	ఉయ్యూరు : శాంతి
లబ్బీపేట : పీవీఆర్ సినిమాస్	కైకలూరు : మాగంటి
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	నూజివీడు : సత్యనారాయణ
పటమట : LEPL INOX	ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	నందిగామ : విజయ
వన్‌టౌన్ : సౌమ్య	తిరువూరు : వెంకటేశ్వరప్యాలెస్

G3 Movies LLP release

మచిలీపట్నం నుంచి యాదగిరిగుట్టకు ప్రత్యేక బస్సు సర్వీసు 25న

మచిలీపట్నం టౌన్, మే 23 : మచిలీపట్నం ఆర్టీసీ డిపో నుంచి ఈనెల 25న యాదగిరిగుట్ట నరసింహస్వామి దేవస్థానానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్టు ఆర్టీసీ డీఎం పెద్దిరాజు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు అల్ట్రా డీలక్స్ బస్సు బయలుదేరి యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, చిలుకూరి బాలాజీ, ముచ్చింతల్ రామానుజ క్షేత్రాలు సందర్శించి సోమవారం ఉదయం మచిలీపట్నం తిరిగి వస్తుందన్నారు. ఒక్కొక్కరికి టికెట్ ధర రూ. 1600 కాగా, ఆన్‌లైన్‌లో టికెట్లు రిజర్వు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 8808807789కు ఫోన్ చేయవచ్చన్నారు.

నరసాపురం బస్సు పునరుద్ధరించాలి

అవపనిగడ్డ : నాగాయలంక నుంచి పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురానికి అవనిగడ్డ డిపో ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ మత్స్యకార సంఘాల ప్రతినిధులు లకనం నాగాంజనేయులు, లంకే శ్రీనివాస ప్రసాద్, నాగిడి పోతురాజు, కర్రి కృష్ణమూర్తి, సైకం విజయ్ భాస్కర్‌రావు, అంద్రాజు ఆదినారాయణ, కొక్కిలిగడ్డ నరసింహారావు గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. రెండు నెలలుగా ఈ బస్సు రద్దు చేయటం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వ్యాపార దృక్పథంతో ఆలోచించకుండా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఆర్టీసీ డీఎంను కోరారు.

టీడీపీ నేతల పరామర్శ

నాగాయలంక : గుల్లలమోద టీడీపీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కొక్కిలిగడ్డ సాంబశివరావు ఇటీవల మృతి చెందారు. దివి మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మండవ బాలవర్థిరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి లకనం నాగాంజనేయులు, లంకే శ్రీనివాస ప్రసాద్, కర్రి కృష్ణమూర్తి, నాగిడి పోతురాజు తదితరులు సాంబశివరావు కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వెంకట్రామాచార్యుల కుటుంబానికి మండలి పరామర్శ

అవనిగడ్డ : వైఖానస ఆగమ పండితులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు దివంగత దీవి వెంకట్రామాచార్యులు కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ గురువారం పరామర్శించారు. వెంకట్రామాచార్యులు హిందూ మత వ్యాప్తికి ఎంతగానో కృషి చేశారన్నారు. స్థానిక శిశు విద్యామందిరం కరస్పాండెంట్‌గా పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. అర్చక సంఘం నేతగా కూడా అర్చకుల సంక్షేమానికి తోడ్పడ్డారని గుర్తు చేశారన్నారు.

సుబ్రహ్మణ్యచౌదరికి రావి పరామర్శ

గుడ్లవల్లేరు : కౌతవరం గ్రామంలో టీడీపీ నాయకుడు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యేశ్వర చౌదరిని గురువారం మాజీ ఎమ్మెల్యే రావి పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకొన్నారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. రమేష్, ఎ.రామ్మోహనరావు, బెల్లంకొండ ఏడుకొండలు, ఈడ్పుగంటి పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

అవనిగడ్డ : భూనీలా సమేత లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఆగమ పండితులు దీవి పార్థ వెంకట రామ శ్రీనివాసాచార్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోతరాజు షణ్ముఖ వెంకట రామ శ్రీవాత్సవ్ - మృణాళిని దంపతులు కల్యాణం నిర్వహించారు. నిత్యహోమం, బలిహరణ, విశేష హోమాలు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు, ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తి కాలనీలో కార్డన్ సెర్చ్

గుడివాడ రూరల్ : జిల్లా ఎస్పీ అద్నాం నయీమ్ ఉత్తర్వుల మేరకు గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ సర్కిల్ పరిధి శ్రీకాళహస్తి కాలనీలో పోలీసులు బుధవారం రాత్రి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు వచ్చి అల్లర్లు సృష్టించకుండా, మరణాయుధాలు కలిగి ఉండకుండా చూడటం కోసం తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని 11 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ కె.యేసుబాబు తెలిపారు.

మొవ్వకు పాఠ్యపుస్తకాలు

కూచిపూడి : ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభానికి మూడు వారాల ముందుగానే పాఠ్య పుస్తకాలు వచ్చాయి. ఎనిమిదో తరగతికి 3760, పదో తరగతికి 4521 పాఠ్య పుస్తకాలు గురువారం మొవ్వ జిల్లా పరిషత్ హైస్కూల్ స్టాక్ పాయింట్‌కు చేరుకున్నాయి. తొమ్మిదో తరగతి పాఠ్య పుస్తకాలు 6006 నాలుగు రోజుల క్రితమే ప్రభుత్వం సరఫరా చేసింది. 1 నుంచి 7వ తరగతి పాఠ్య పుస్తకాలు విజయవాడలోని పంపిణీ కేంద్రం నుంచి మొవ్వ స్టాక్ పాయింట్‌కు తీసుకువచ్చినట్లు మండల విద్యాశాఖాధికారి-1 ఎన్. శివశంకర్‌రావు, ఎంఈవో-2 కె.శ్రీలక్ష్మి వెల్లడించారు. పుస్తకాలను సీఆర్పీలు సిహెచ్.శ్రీమన్నారాయణ, తాతా సమర్పణరావు, చీలి నాగరాజు, కృష్ణార్జునరావు, సిహెచ్.నాగ హిమజ, కంచర్ల ఆంజనేయులు సారథ్యంలో భద్రపరిచారు.

విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ నేత పొన్నపల్లి మృతి

గుడివాడ : విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయుడు పొన్నపల్లి బాలశివరామప్రసాద్(63) రహదారి ప్రమాదంలో గాయపడి విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. రాజేంద్రనగర్‌లోని స్వగృహంలో ఆయన భౌతికకాయాన్ని సంఘ నాయకులు భవిరి శంకరనాథ్, చింతలూరి సత్యనారాయణ, వసుధ బసవేశ్వరరావు, సంఘీయులు, ఉపాధ్యాయులు సందర్శించి నివాళులర్పించారు.

మందపాకల నాంచారమ్మ జాతర

కోడూరు : మందపాకల గ్రామంలో అద్దంకి నాంచారమ్మ జాతర వైభవంగా జరిగింది. గురువారం ఉదయం పోతురాజు స్వామి జాతర నిర్వహించారు. జాతర సందర్భంగా నాంచారమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త గాదె కృష్ణబాబు పర్యవేక్షించారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి

గుడివాడ రూరల్ : అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షించాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలం వస్తున్నందున తాగునీటిపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఎంపీడీవో జ్యోతి, గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ మట్టా నాగమణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

పామర్రు : ఎస్సై ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పెదమద్దాలి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఆరుగురిని అదుపులోకి తీసుకుని 2.9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

వీరపనేనిగూడెంలో గురుకుల ఇంటర్వ్యూలు

పెడన రూరల్ : బల్లిపరు గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినులకు ఈనెల 29వ తేదీన వీరపనేనిగూడెం గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ జరుగుతుందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎన్.రూతమ్మ తెలిపారు. బల్లిపరులో 48, మోటూరులో 6, చల్లపల్లిలో 11 ఖాళీలు ఉన్నాయన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థినులకు ర్యాంక్ కార్డు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

వాసవీలో ఎంసెట్ ప్రశాంతం

పెడన రూరల్ : నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసెట్‌కు చివరిరోజున 193 మంది విద్యార్థులకు 185 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ బిఆర్ఎస్ రెడ్డి తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

ముగిసిన బ్రహోత్సవాలు

పామర్రు : ఎలకుర్రు అగ్రహారంలో భ్రమరాంబ చెన్నమల్లి ఖార్జునస్వామి వార్షిక బ్రహోత్సవాలు గురువారం త్రిశూల స్నానం, ఏకాదశ ప్రదక్షిణాలతో ముగిశాయి. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కాశీనాధుని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నసమారాధన నిర్వహించారు. ఎలకుర్రుతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి సేవలో కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : జలాలపేట లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాలు వైభవం గా జరిగాయి. కల్యాణోత్సవంలో మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.



విజయవాడ : శైలజ	మచిలీపట్నం : సిరివెంకట్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	గుడివాడ : జి3సింధూర
విజయవాడ : మిరాజ్‌సినిమాస్	అవనిగడ్డ : వెంకటేశ్వర
ఎం.జి.రోడ్డు : లైలా INOX	కైకలూరు : జి3విజయలక్ష్మి
లబ్బీపేట : పీవీపీ సినీపోలీస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
లబ్బీపేట : పీవీఆర్ సినిమాస్	గన్నవరం : శాంతి
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	హనుమాన్‌జంక్షన్ : కెవిఎస్‌టాకీస్
పటమట : LEPL INOX	నూజివీడు : ద్వారకసినిమాస్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	ఇబ్రహీంపట్నం : బాలాజీవికానియా
వన్‌టౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్	కొండపల్లి : శివకృష్ణ
భవానీపురం : స్వాతి	కంచికచర్ల : శ్రీనివాస
పామర్రు : తారాస్క్రీన్స్	నందిగామ : జి3మయూరి
కానూరు : శ్రీవిజయలక్ష్మి	జగ్గయ్యపేట : జి3కమల
పోరంకి : శ్రీవెంకటకృష్ణ	మైలవరం : సంఘమిత్ర
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మి	తిరువూరు : న్యూప్యాలెస్
ఉయ్యూరు : జి3శ్రీనివాస	విస్సన్నపేట : వెంకటేశ్వర
చల్లపల్లి : సాగర్	గంపలగూడెం : రామమోహన్

G3 Movies LLP release



EDUCATION

» మంచి ఉద్యోగం కావాలా? చదవండి B.Sc. ఫోరెన్సిక్ సైన్స్ / అగ్రికల్చర్ / డైరీ సైన్స్ / AI & ML; BBA; B.Voc. మెడికల్ ఇమేజింగ్ . అడ్మిషన్లకై సంప్ర : 84658 74867, మేరీ స్టెల్లా కాలేజ్, విజయవాడ.

AJB - 182328

PLOT FOR SALE

» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో CRDA Approved Open Plots అందుబాటు ధరలలో కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999

AJB - 086048

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737



ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

25% సిటీ / జిల్లా ప్రకటనలకు డిస్కౌంట్

15% జోన్ ప్రకటనలకు డిస్కౌంట్

మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737